# సర్వేలను వేగవంతం చేయాలి : బాపట్ల జిల్లా కలెక్టరు

**బాపట్ల,మార్చి17,ప్రభాతవార్త:** గ్రామ సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలను వేగవంతం చేయాలని ఎంపీడీఓ లను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నుండి అన్ని మండల ఎంపీడీఓలతో వీక్షణ సమావేశం నిర్వహించారు. గ్రామ సచివాలయాల ద్వారా నిర్వహించే పలు సర్వేలపై ఎంపీడీఓ లను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, అంకితభావంతో పూర్తిచేసే విధంగా సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. సర్వేలను 100 త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అంగన్ వాడి సిబ్బంది, ఏఎన్ఎం ల సమన్వయంతో ఆరు సంవత్సరంలోపు ఉన్న పిల్లలకు ఆధార్ నమోదు చేయించాలని అన్నారు. సచివాలయ సిబ్బంది సెక్రటరీలతో సమన్వయంతో పని చేసే విధంగా చూడాలన్నారు. జనన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో ఉన్నా కూడా ఆధార్ చేయించకపోవడం గల కారణాలపై ఆయన ఆరా తీశారు. వెనువెంటనే ఆధార్ నమోదుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ లను ఆయన ఆదేశించారు. పాఠశాలల తనిఖీల సర్వేలో ఎక్కువ మండలాలు తనిఖీ చేయుటలో వెనుకబడి ఉన్నాయని, ఆ సర్వేను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో ఐ వి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై



ఎంపిడిఓ లకు ఆయన సూచనలు చేశారు. పింఛన్ పంపిణీలో ఐవీఆర్ఎస్ ద్వారా ఒక వెయ్యి 125 మంది లబ్ధిదారుల నుండి ప్రతికూలంగా ప్రజాభిప్రాయం వచ్చిందన్నారు. ఈ ఫిర్యాదులను మండలాల వారీగా విభజించడం జరిగిందన్నారు. ఈ ఫిర్యాదులపై పర్యవేక్షణకు మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడమైనదని ఆయన తెలిపారు. అధికారులు ఇచ్చే నివేదికలను ఎంపీడీఓలు ఈనెల 20వ తేదీలోపు అందజేయాలని అన్నారు. వాటి ఆధారంగా సిబ్బందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పింఛన్ పంపిణీలో సిబ్బంది అవినీతికి పాల్పడ్డారని తెలిసిన ఎడల వారిపై నిబంధన మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మండలాలలో సచివాలయ సిబ్బంది బయో మెట్రిక్ ద్వారా హాజరు వేయడం లేదని ఆయన తెలిపారు. సిబ్బంది అందరూ బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలని ఆయన అన్నారు. హాజరు నమోదులో జిల్లా వెనుకబడి ఉందని ఆయన తెలిపారు. ఏప్రిల్ మాసము నుండి జీతభత్యాలు బయోమెట్రిక్ హాజరు ఆధారంగా చెల్లించబడతాయని ఆయన తెలిపారు. సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా ఉదయం మరియు సాయంత్రం రెండు పూటలా బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలని ఆయన అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి విభిన్న ప్రతిభావంతులకు కావలసిన ఉపకరణాల పై సర్వే చేయాలని ఎంపీడీవో లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సచివాలయ సిబ్బందిని ఇంటింటికి పంపి సర్వే చేయాలని తెలిపారు. ఈ సర్వే ను సోమవారం మొదలుపెట్టి శుక్రవారం నాటికి పూర్తి చేసి నివేదిక అందజేయాలని తెలిపారు. ఆ నివేదికల ప్రకారంగా వారికి కావలసిన ఉపకరణాలు అందజేసి వారి ముఖంలో చిరునవ్వును చూడాలని ఆయన అన్నారు. గ్రామ సచివాలయము మరియు వార్డ సచివాలయం సిబ్బంది చేసే సర్వేలు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టిలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. సర్వే నివేదికలను రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సిబ్బంది సర్వేలను పూర్తిస్థాయిలో చేయుటకు ఎంపిడిఓలు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి పద్మ, బాపట్ల డి.ఎల్.డి.ఓ విజయలక్ష్మి, చీరాల డి ఎల్ డి ఓ పద్మావతి, వీక్షణ సమావేశం ద్వారా అన్ని మండలాల ఎంపిడిఓలు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలి

**-జిల్లా ఎస్పీ తుషార్ డూడి**

**బాపట్ల,మార్చి17,ప్రభాతవార్త:** ఫిర్యాదుదారులు పట్ల సహృదయ భావంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులకు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం మరియు గ్రామానికి చెందిన 60 సంవత్సరాల వయస్సు కలిగిన మాజేటి శంకర్ కుమార్ అను వ్యక్తి కాలికి గాయమై నడవడానికి ఇబ్బంది పడుతు తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా ఎస్పీ నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చారు. సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న ఎస్పీ స్వయంగా అతడి వద్దకే వెళ్ళి అతడి సమస్యను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు ఎంతో భాదతో వారి సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కార్యాలయాలకు వస్తుంటారని,



వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించి సహృదయ భావంతో మాట్లాడి వారి సమస్యలను విని వాటిని పరిష్కారం చేస్తామనే భరోసా వారికి కల్పించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీలను చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు సమస్యలను పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు, ఇతర సమస్యలతో 54 మంది అర్జీ దారులు తమ సమస్యలు స్వయంగా విన్నవించుకున్నారని, వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# బర్లీ పొగాకు రైతులను ఆదుకోవాలి: ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి17,ప్రభాతవార్త: ప్రభుత్వాలకు విదేశీ మారక ద్రవ్యాన్ని అర్జించి పెట్టె బర్లీ పొగాకు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని,వారికి అండగా నిలవాల్సిన భాధ్యత ప్రభుత్వాలపై ఉందని మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.



సోమవారం శాసనసభప్రశోత్తరాల సమయంలో బర్లీ రైతుల సమస్యలను సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళారు. బర్లీ పొగాకు రైతుల ఆందోళనపై వ్యవసాయశాఖామంత్రి తక్షణమే దృష్టి పెట్టాలని కోరారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం నెల్లూరు జిల్లాల్లో ప్రధాన వాణిజ్య పంటగా సాగు అవుతున్న బర్లీ పొగాకు సరైన ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. గత సంవత్సరం క్వింటాకు 10వేలు ధర పలికితే ఈ ఏడాది 4,5వేలకి మించి ధరలేదన్నారు. ఎకరాకు 30నుంచి 40వేల వరకు ముందస్తు కౌలు చెల్లించి బర్లీ పొగాకు వేసిన రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. వర్జీనియా,బర్లీ పొగాకు ఎగుమతులు 2023-24 దాదాపు 12,006కోట్లకు పైగా జరిగాయని చెప్పారు. బర్లీ పొగాకు వినియోగం విదేశాలలో ప్రముఖ సిగరెట్ల తయారీలో వినియోగిస్తారని అన్నారు. బర్లీ పొగాకుపై 2022-23లో కేంద్రప్రభుత్వానికి పొగాకు అమ్మకాల రూపంలో వచ్చిన ఎక్సైజ్ ఆదాయం రూ.72,788కోట్లు, స్థూల పన్ను ఆదాయంలో పొగాకు ఉత్పత్తుల నుండి 2016-17లో 1.27శాతం 2023-24లో 2.2శాతం వసూలు చేశారని అన్నారు. ప్రభుత్వానికి పన్నుల రూపేణ ఆదాయంతో పాటు ఎగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యం లభిస్తున్న విషయాన్ని గమనించాలన్నారు. పొగాకు బోర్డు గుంటూరులో ఉన్నప్పటికి రైతులకు ఎలాంటి ఉపయోగంలేదని, బ్యార్నీ పొగాకు, బర్లీపొగాకు, వర్జీనియాపొగాకు సాగుకు పరిమితంగానే అనుమతులు ఇస్తున్నారు కానీ, ధరలు స్థిరంగా కొనసాగేలా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ప్రత్తిపాటి చెప్పారు.సమస్య తీవ్రతను గుర్తించి, కూటమి ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. విజన్2047చంద్రబాబు దూరదృష్టి మాత్రమే కాదు భావితరాల భవిష్యత్తు నిర్ణయించే యాక్షన్ ప్లాన్....భవిష్యత్తు పరిణామాలను ఊహించలేని అజ్ఞానులే చంద్రబాబు దూరదృష్టిని, ఆలోచనలని తప్పుపడతారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి అన్నారు.ప్రధాని నరేంద్రమోడీ చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల సమిష్టి ఆలోచనల ప్రతిరూపమే వికసిత ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. విజన్ 2047 చంద్రబాబు ఆలోచన దూరదృష్టి మాత్రమే కాదు, భావితరాల భవిష్యత్తు నిర్ణయించే యాక్షన్ ప్లాన్ అని అన్నారు. దీని ముఖ్య ఉద్దేశం తలసరి ఆదాయం పెంపు అని, ప్రస్తుతం రూ.2.68లక్షలుగా ఉన్న తలసరి ఆదాయాన్ని 2047నాటికి రూ.34లక్షలకు పెంచటం లక్ష్యమని చెప్పారు. గత ప్రభుత్వం సాగించిన విధ్వంస పాలన ప్రజలకు రాష్ట్రానికి ఎంతో చేటు చేసిందన్నారు. జగన్ దుందుడుకు చర్యలు, అనాలోచిత నిర్ణయాల వలన, తెలంగాణాలో భూముల ధరలు పెరిగితే, ఏపీలో ఊహించని విదంగా ధరలు తగ్గిపోయాయి అని అన్నారు. విజన్ ముఖ్య ఉద్దేశం విద్య,వైద్యం, ఉపాధికల్పన,రైతుల మహిళలు అన్ని వార్గాల ఆర్థికాభివృద్ధి తద్వారా సంతోషకరమైన సమాజాన్ని, రాష్ట్రాన్ని నిర్మించటం, పేదరికంలేని నూతన సమాజాన్ని నిర్మించటం విజన్2047 లక్ష్యమని ప్రత్తిపాటి చెప్పారు.

# చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, కార్మికుడికి ప్లాట్‌ఫామ్ రిక్షా పంపిణీ

**-మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారులు**

**మంగళగిరి,మార్చి 17,ప్రభాతవార్త :** నియోజకవర్గంలో పేద,.బడుగు, బలహీన వర్గాల వారికి రాష్ట్ర ఐటి,విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా సహాయ సహకరాలు చేస్తే అండగా ఉంటునా ్నరని రాష్ట్ర సివిల్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార ్థసారధి అన్నారు.27వ వార్డుకు చెందిన సనంగుల పెదకొండయ్య,బాలాజీ నగర్‌కు చెందిన దండిగిరి వెంకటరత్నంకు తోపుడు బండ్లు 24వ వార్డుకు చెందిన కర్నాటి నాగేశ్వరరావుకు ఫ్లాట్‌ఫామ్ రిక్షా అందజేశారు.నవులూరు గ్రామానికి



చెందిన షేక్ అల్లాభక్షు,రాయపాటి దమయంతికి తోపుడు బండి పంపణీ చేవారు.అద్దెబండ్లు తీసుకొని వ్యాపారం చేసుకుంటున్నామని తమకు బండ్లు అందచేయాలని చిరువ్యాపారులు,రిక్షా కార్మికుడు మంత్రి నారా లోకేష్ ని కోరగా స్పందించిన మంత్రి లోకేష్ సా ్తనిక నాయకులు చేతుల మీదుగా తోపుడు బండ్లు,ఫ్లాట్‌ఫామ్ రిక్షా అందజేయించారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,10వవార్డు అధ్యక్షులు కౌతారపు శ్రీనివాసరావు,24వ వార్డు అధ్యక్షులు గంజి చంద్రశేఖర్‌రావు,నవులూరు గ్రామపార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు,వంగర హనుమాన్,ఊట్ల శ్రీమన్నారాయణ,కొల్లి వెంక ట్రావు,కొత్త శ్రీనివాసరావు,ఆకునూరి ఉమామహేశ్వరరావు,దామర్ల చంద్ర,మంద్రు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 8వ వార్డులో గొట్టపుబావులకు మరమ్మత్తు

**చిలకలూరిపేటటౌన్, మార్చి17, ప్రభాతవార్త:** వేసవికాలం దృష్ట్యా మాజీమంత్రివర్యులు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల ప్రకారం అన్ని వార్డులలో గొట్టపుబావుల మరమ్మత్తు నిమిత్తం 8వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ కొత్త వెంకటకుమారీ ఆధ్వర్యంలో మరమ్మత్తులునిర్వహించారు. కార్యక్రమంలో మురుకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, గోపిదేసి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయసాధనకు కృషి చేయాలి : ముప్పాళ్ళ నాగేశ్వరరావు

**పెదకూరపాడు, మార్చి 17 ప్రభాతవార్త :** సాయుధ పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిని పదులపరు



చుకున్న ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అప్పుడే మృతవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్ళగలుగుతామని రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పెదకూరపాడు లో మాజీ శాసనసభ్యులు దర్శి లక్ష్మయ్య సాయుధ పోరాట యోధులు అంబటి హనుమంతరావు, దర్శి పానకాలరావు, తురక చిన్నప్ప తదితర స్థూపాల వద్ద సిపిఐ జెండాను ఆవిష్కరించి మృతవీరులకు ఘనంగా నివాళులర్పించారు. పెదకూరపాడు సిపిఐ శాఖ ఆధ్వర్యంలో పెదకూరపాడు పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొమ్మలపాటి శరత్‌చంద్ర జ్యోతి శ్రీ అధ్యక్షత వహించారు. అనంతరం ముప్పాళ్ళ నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ఈ రాష్ట్ర ప్రగతి కోసం ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం పాలకుల విధానం పట్ల అన్ని రంగాలలో ప్రజల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పరిపాలన వ్యాపారి ఎదుర్కొంటారని పరిపాలన వ్యాపారి ఎదుర్కొంటారని పరిపాలన వ్యాపారంగా మారి ప్రజా సంక్షేమంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించి సాధించిన హక్కులను నేటి పాలకులు కార్పోరేట్ శక్తులకు దాన తత్త్వం చేస్తూ ప్రజా సంక్షేమాన్ని విడనా ఆడుతూ ఉన్నారని దీనికి వ్యతిరేకంగా సిపిఐ నిర్వహించే పోరాటాలు సభ్య సమాజం పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ప్రతి ఒక్కరూ నామినీ పేరును నమోదు చేసుకోవాలి

**-బ్యాంక్ మేనేజర్ సూర్యప్రకాష్**

**పొన్నూరు, మార్చి 17,ప్రభాతవార్త:** ప్రతి బ్యాంకు ఖాతాదారుడు తమ ఖాతాకి సంబంధించి నామినీ పేరును తప్పని సరిగా నమోదు చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ సూర్యప్రకాష్



సూచించారు. భారతీయ రిజరు ్వ బ్యాంక్, అవార్డు స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అనే అంశంపై అవగాహనా సదస్సు జరిగింది. ఈ సదస్సులో సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఖాతాదారులు వివిధ రకాల డిపాజిట్లలో కూడా పొదుపు చేసుకొనే విధంగా ఆలోచన చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ తీసుకున్న రుణాలను తిరిగి సకాలంలో చెల్లించాలన్నారు. రుణాలు తీసుకున్నవారు తిరిగి చెల్లిస్తే మరికొంత మందికి రుణాలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ నగదు రహిత లావాదేవీలను కూడా అలవాటు చేసుకోవాలన్నారు. రీసోర్స్ పర్సన్ జానకీరామ్ మాట్లాడుతూ ఖాతాదారులు ఖచ్చితంగా సామాజిక భద్రతా పథకంలో చేరాలని కోరారు. సదస్సులో మేనేజర్లు మణిభూషణం, సురేష్, వెంకటేశ్వర్లు మాట్లాడారు. పొదుపు గురించి, నగదు రహిత లావాదేవీల గురించి వీధి నాటిక ప్రదర్శన చేశారు. ఈ నాటిక ప్రదర్శన ఖాతాదారులను విశేషంగా ఆకట్టుకుంది. అవగాహనా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అవార్డు సంస్థ ప్రతినిధులు కె.జాషువా, ఆర్.మదన్, బి.పీటర్, నాగమణి, గ్రామ రైతులు, గ్రూప్ మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకురాలికి డాక్టరేట్

**పొన్నూరు, మార్చి 17,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని బయోమెడికల్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కటికల హిమబిందు అనే అధ్యాపకురాలికి ఎలక్ట్రానిక్స్-కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డిజైన్ ఆఫ్ సీమాస్ ఎపిరెటీనల్ విజన్ రీసెట్టరేషన్ సిస్టమ్ అనే అంశంపై ఆమె పరిశోధన



చేశారని తెలిపారు. ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ డిపార్టుమెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.పిచ్చయ్య, బెంగుళూరు అల్లియన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ డిపార్టుమెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జీ.రమణమూర్తిలు సంయుక్త గైడ్‌లుగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈమె తన పరిశోధనలో భాగంగా ఒక ఎస్‌సీఐ, మూడు స్కోపస్ పేపర్లు, ఒక జర్మన్ పేటెంట పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కటికల హిమబిందును వర్సిటీ వీసితోపాటు ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# ప్రారంభమైన పదిపరీక్షలు

**యడ్లపాడు, మార్చి 17, ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలు మండలంలో సోమవారం ప్రారంభ మైనాయి. మండల కేంద్రం యడ్లపాడులో మూడు పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేయటం జరిగింది. ఇందులో మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి



మొత్తం 452మంది విద్యార్థులకుగాను ఇందులో 440మంది విద్యార్థులు హాజరు కాగా 12మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని ఎంఇవో నాగరత్నం తెలిపారు.

# శనగ కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి : ఎవో

**యడ్లపాడు, మార్చి 17, ప్రభాతవార్త :** ప్రస్తుతం ప్రభుత్వం 5650గా శనగ మద్దతు ధర నిర్ణయించటం జరిగిందని, అలాగే శనగ కొనుగోలు కేంద్రాలు కూడా అందుబాటులో ఉన్నాయని, పంటను రైతులు తక్కువ ధరకు అమ్ముకోకుండా రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న యడ్లపాడు మార్క్‌ఫెడ్ వారి ద్వారా కొనుగోలు జరుగుతాయని మండల ఎవో సిహెచ్ సరిత తెలిపారు. మండల పరిధిలోని జాలాది గ్రామంలో సోమవారం అమె శనగ సాగు చేసిన రైతులతో కలసి పంటను క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఇందులో భాగంగా జనవరిలో సాగు చేసిన రైతులు ప్రస్తుతం శనగ కోతకు వచ్చి ఉన్నదని, నవంబర్,డిసెంబర్ మాసంలో శనగ సాగు చేసిన రైతులు వచ్చిన దిగుబడులను గ్రామాలలోనే అమ్ముకోవటం జరిగిందన్నారు. మార్క్‌ఫెడ్ డిఎం అర్‌జె కృష్ణా, డీసీఎంఎస్ మేనేజర్ బి హరగోపాల్ మార్క్‌ఫెడ్ నుండి అరుణ్ కొనుగోలు కేంద్రాల ద్వారా మండలంలో సాగుచేసిన కంది, శనగ పంటలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తారని తెలిపారు. రైతులు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకున్న యడల వారి నమూనాలను పరిశీలించి కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు.

# ప్లాస్టిక్ రహిత పట్టణంగా మాచర్ల పురపాలక సంఘం

**మాచర్ల, మార్చి 17 ప్రభాతవార్త:** మాచర్ల పురపాలక సంఘ రిధిలో ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు పురపాలక సంఘ అధికారులు సిబ్బందితో కలిసి సోమవారం సైతం సోదాలు నిర్వహించారు. ఉదయం నుంచే సచివాలయ సిబ్బంది మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులతో కలిసి పట్టణంలోని దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లభించచిన లగేజీ కవర్లను చించి వేసి వ్యాపారులకు, వినియోగదారులకు అవగాహన కల్పించారు. వినియోగదారులు జూట్ బ్యాగులను మాత్రమే వాడాలని సూచించారు.



# ఐటీడీఏ లబ్ధిదారులకు ఆహార సరుకుల పంపిణీ

మాచర్ల, మార్చి 17 ప్రభాతవార్త: మాచర్ల మండల పరిధిలోని బెల్లంకొండ వారిపాలెం చెంచుకాలనీ ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ ద్వారా సోమవారం ఆహారపు సంచులను పంపిణీ చేశారు. చెంచు తెగలకు వారికి పనిలేని కాలంలో మూడు నెలలకు ఒకసారి వారి జీవనం కోసం రాష్ట్ర ప్రభుత్వం కుటుంబానికి రెండు ఆహారపు సంచులు పంపిణీ చేస్తూ ఉంది. పాఠశాలలో ప్రాజెక్టు ఆఫీసర్ ద్వారా ప్రధానోపాధ్యాయులు పాల్వాయి శ్రీనివాసులు, అర్హులైన వారికి ఆహారపు సంచులు అందజేశారు.



# ప్రజాసమస్యల వేదికకు రెండు అర్జీలు

కారంపూడి, మార్చి 17 ప్రభాతవార్త: స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రెండు అర్జీలు అందినట్లు తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం అధికారులు పాల్గొన్నారు. ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, ఇన్‌ఛార్జి ఈఓపీఆర్డీ కసిన్యానాయక్, ఏపీఓ కోటిరెడ్డి, వెలుగు సూపర్‌వైజర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతి పరీక్షలకు 685 మంది విద్యార్థులు హాజరు

కారంపూడి, మార్చి 17 ప్రభాతవార్త: మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు 685 మంది విద్యార్థులు సోమవారం హాజరయ్యారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 705 విద్యార్థులకు గాను 20 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 685 మంది పరీక్షలు రాశారు. సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, జిల్లా పరిషత్ హైస్కూల్, మోడల్ స్కూల్



సెంటర్లను ఏర్పాటు చేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సౌకర్యాలు కల్పించారు.

# ఫుడ్ బాస్కెట్ స్కీం పునరుద్ధరణతో చెంచు కుటుంబాలకు సరకులు పంపిణీ

**రెంటచింతల, మార్చి 17 ప్రభాతవార్త:** చెంచుగూడేల్లోని మహిళలు పౌష్టికాహార



లోపంతో ఇబ్బంది పడకుండా వీరి కోసం కేంద్ర ప్రభుత్వం ఫుడ్ బాస్కెట్ పథకానికి శ్రీకారం చుట్టింది. సంవత్సరంలో ఏడు నెలలపాటు పౌష్టికాహారం అందజేయాల్సిన ఈ పథకానికి గత వైకాపా హయాంలో అధికారులు పట్టించుకోలేదు. వివిధ పథకాల అమలు కేంద్ర నిధులు విడుదల చేసినా ఐదేళ్ల అధికారంలో ఉన్న వైకాపా చెంచుల ప్రగతిపై దృష్టి సారించకపోవడంతో నేడు కూటమి ప్రభుత్వం చొరవ చూపడంతో చెంచుల సంక్షేమానికి శ్రీశైలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ద్వారా నిత్యావసర సరకులను అందజేస్తోంది. ఈ క్రమంలో స్థానిక రేగులమాణ్యంలోని చెంచు కుటుంబాలకు సోమవారం నూనె, కందిపప్పు మరో 10 రకాల సరకుల కిట్టును అధికారులు పంపిణీ చేశారు. దీంతో చెంచు కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశాయి. కార్యక్రమంలో తెదేపా నేతలు మూలి రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, మారాజు శ్రీను, ఒరుగంటి ఇన్నారెడ్డి, పంచాయతీ సెక్రటరీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం

**గురజాల,మార్చి 17 ప్రభాతవార్త:** మండలంలో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు 720 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 713 మంది హాజరయ్యారు. ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. పట్టణంలోని ప్రభుత్వోన్నత పాఠశాల, శివాని విద్యానికేతన్, గుడ్ న్యూస్ స్కూల్, పల్లెగుంత గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఎంఈవో సాంబశివరావు తెలిపారు.

# మహంకాళి అమ్మవారికి రెండవ రోజు ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, మార్చి 17 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో సోమవారం ఆలయ 50వ తిరునాళ్ళ మహోత్సవాల రెండవ రోజు ఘనంగా ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ఈవో నలబోతు మాధవిదేవి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తనయుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య, కుమార్తె డాక్టర్ చదలవాడ అమూల్య ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ



కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకొని నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. అదే విధంగా తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా రెండవ రోజు వాస్తుపూజ, గవ్యాంతం, వాస్తు హోమం, వాస్తు బలి, ప్రధాన కలశారాధన, అమ్మవారికి పంచామృత స్నపనం, జప పారాయణాలు, మహాలింగార్చన కార ్యక్రమాలు జరిగాయి. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అదే విధంగా మహిళలు పెద్ద సంఖ్యలో పొంగళ్ళు పొంగించి మొక్కుబడులు చెల్లించుకున్నారు.

# పేదల అభ్యున్నతికి దాతలు ముందుకు రావాలి

**-నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి పఠాన్ ఫిరోజ్‌ఖాన్**

**పొన్నూరు, మార్చి 17,ప్రభాతవార్త:** పేద ప్రజల అభ్యున్నతికి స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ పఠాన్ ఫిరోజ్‌ఖాన్ సూచించారు. నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా రోగులకు దుప్పట్లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఫిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ



మానవ సేవే మాధవ సేవ అన్నట్లుగా ప్రతి ఒక్కరూ పేదలకు సేవ చేయాలన్నారు. పేదలకు సేవ చేస్తే ఆ భగవంతునికి సేవ చేసినట్లేనన్నారు. సంస్థ అధ్యక్షురాలు చింతల రత్నకుమారి మాట్లాడుతూ అవసరతలో ఉన్నవారిని ఆదుకోవడమే ధ్యేయంగా సంస్థ పనిచేస్తోందన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చాందిని, కె.మురళి, వి.ప్రసాదరావు, సేవా సంస్థ ప్రతినిధులు తుమ్మల ప్రశాంతరాజు, చక్కా శ్రీనివాసరావు, సిహెచ్ దివాకర్, డి.స్టీవెన్, దక్కుమళ్ళ రాంబాబు, ఐనవోలు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

**నరసరావుపేట టౌన్, మార్చి 17 ప్రభాతవార్త :** పట్టణంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద సోమవారం శ్రీసత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సి.హెచ్.మాధవ్, ఏ.వి.హరనాధ్‌బాబు, నాగరాజు మాస్టారు, మహిళా కోఆర్డినేటర్ జమ్ముల లక్ష్మి, సేవాదళ్ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.



శంకరభారతీపురం పాఠశాలలో 300 మంది విద్యార్థులకు మజ్జిగను పంపిణీ చేశామన్నారు. పరీక్షలు అయిపోయేంతవరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని సేవాసమితి సభ్యులు తెలియజేశారు.

# ఎమ్మెల్సీ సోము వీర్రాజును సత్కరించిన భాజపా నాయకులు

మంగళగిరి,మార్చి 17,ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సోము వీర్రాజు ఎమ్మెల్సీగా నియమితులైన సందర్భంగా సోమవారం తాడేపల్లి లోని ఆయన నివాసంలో బిజెపినాయకులు మర్యాదపూర్వకంగాకలిసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర చేనేత సెల్ కన్వీనర్ జగ్గారపు శ్రీనివాసరావు,బిజెపిగుంటూరు జిల్లా ఓబిసి అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ,బిజెపి మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్,బిజెపి కిసాన్ మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి శ్రీనివాసరావు,ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోవెలకారు రాకేష్ జి,. బిజెపి మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు,బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు కాండ్రు భానుకిషోర్,సీనియర్ కార్యకర్త దామర్ల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



# జనసేన కేంద్ర కార్యాలయంలో జనవాణి

మంగళగిరి,మార్చి 17,ప్రభాతవార్త : స్థానిక జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలనుండి వచ్చినవారు తమ సమస్యలను విన్నవించారు.వారినుంచి అర్జీలను ఏపి మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్,జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సూచించారు.కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.శివపార్వతీ,లీగల్ సెల్ ప్రతినిధి జయలక్ష్మీ,ఏపి పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధుసూధనరావు, జనసేన పార్టీ గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి,ఎంటిఎంసి అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు,మంగళగిరి నియోజకవర్గ యువజన నాయకులు చిట్టెం అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



## క్లౌడ్ కంప్యూటింగ్,డేటా సైన్స్ పైథాన్ల పై కార్యశాల

తాడేపల్లి,మార్చి 17,ప్రభాతవార్త : కెఎల్‌యు డీమ్డ్ విశ్వవిద్యాలయం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్తంగా యూనివర్సిటీ బిసిఏ విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్,డేటా సైన్స్ పైథాన్‌లలో నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు 6రోజుల కార్యశాలను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.సుబ్రహ్మణ్యం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నుండి వచ్చిన నలుగురు ట్రైనర్‌లు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారని,ఈ విధమైన శిక్షణ ద్వారా విద్యార్థులు గ్లోబల్ సర్టిఫికేషన్స్ ను సాధించడమే కాకుండా చక్కని ఉపాధి అవకాశాలను పొందుతారని,ఉన్నత విద్యావకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు.ఇందుకు సహకరించిన కెఎల్ నైపుణ్యాభివృద్ధి విభాగం,రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ,ప్రొఫెసర్ వీసీలు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ కె.రాజశేఖరరావు,డాక్టర్ ఎన్.వెంకట్రామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,స్కిల్ డెవలప్‌మెంట్,స్టూడెంట్స్ ప్రొగ్రెషన్ డీన్ ఆచార్య డాక్టర్ ఎ.శ్రీనాథ్,బిసిఏ విభాగాధిపతి డాక్టర్ భగవాన్,అధ్యాపకులు రామకృష్ణ,హేమలత,సిద్దార్ధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు

బాపట్ల,మార్చి17,ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 17 నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని పోలీసు అధికారులు తెలిపారు. సోమవారం పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడానికి పరీక్షా కేంద్రాలలోకి ప్రవేశించే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపడం జరుగుతుందన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, విధులు నిర్వహించే ఇన్విజిలేటర్లు, సహాయ సిబ్బందిని మినహా ఎవ్వరిని పరీక్షా కేంద్రాలలోకి అనుమతించడంలేదన్నారు. వారి గుర్తింపు కార్డు, హాల్ టికెట్ లను పరిశీలించిన తరువాతే అనుమతించడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ కేంద్రాల సమీపంలో ఎవరూ గుంపులుగా గుమికూడకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.పరీక్ష కేంద్రాల సమీపంలో చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పరీక్ష ముగిసేంతవరకు జిరాక్స్,ప్రింటింగ్,ఇంటర్నెట్ సెంటర్లు మూసివేసే విధంగా నిర్వాహకులకు ఆదేశాలు జారీ చెయ్యడం జరిగిందన్నారు. కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించామన్నారు. పరీక్ష ముగిసాక ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యడానికి పటిష్ట ఎస్కార్ట్ ఏర్పాటు చేశారన్నారు. పరీక్షలు సజావుగా, సాఫీగా జరగడానికి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి జిల్లా పోలీస్ శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.




# అన్న క్యాంటీన్‌ను సందర్శించిన తెదేపా నాయకులు

నరసరావుపేట, మార్చి 17 ప్రభాతవార్త : పట్టణంలోని అన్న క్యాంటీన్‌లను తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి లు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా సత్తెనపల్లిరోడ్డులోని స్టేడియం వద్ద, మార్కెట్ సెంటర్‌లోనూ, పల్నాడు బస్టాండ్‌లోనూ ఉన్న అన్న క్యాంటీన్‌లను వారు పరిశీలించారు. ఆహార నాణ్యతను పరిశీలించడంతో పాటు ప్రజలకు అందిస్తున్న మెనూను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలకు పెద్దపీట వేయాలన్నారు. పరిశుభ్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల ఆకలి తీర్చేందుకు ప్రవేశపెట్టిన అన్న క్యాంటీన్ల నిర్వహణలో లోపాలు రానివ్వవద్దన్నారు.



**ఈద్గా మైదానాన్ని పరిశీలించిన నాయకులు ...**

పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో ఉన్న ఈద్గా మైదానాన్ని సోమవారం టిడిపి సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం మత పెద్దలతో మాట్లాడారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ఎన్నో ఏళ్ళుగా ఈద్గా మైదానంలో ప్రత్యేక నమాజ్ కార్యక్రమాలు జరగడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమం కొరకు అవసరమైన మౌలిక వసతులు అన్ని కల్పిస్తామన్నారు. అదే విధంగా ఇఫ్తార్ విందు కార్యక్రమంలో వారు పాల్గొని ఉపవాస దీక్షలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలను తెలియజేశారు.

# ఎస్సీ వర్గీకరణ మిశ్రా కమిషన్ నివేదిక కెబినెట్ ఆమోదంపై హర్షం

గుంటూరు విద్య,మార్చి 17,ప్రభాతవార్త : ఎస్సీ ఉపవర్గీకరణ అంశంపై రాష్ట్రప్రభుత్వం నియమించిన రంజన్‌మిశ్రా ఏకసభ్య కమిషన్ నివేదికను సోమవారం జరిగిన కెబినెట్ సమావేశం ఆమోదించడం హర్షనీయమని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.జిల్లా కార్యాలయంలో జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో ఎస్సీ ఉపవర్గీకరణ అంశంపై చర్చించారు.వర్గీకరణ అంశం ఇప్పటిది కాదని,దాదాపు 30సంవత్సరాల నుంచి ఉద్యమం జరుగుతుందని దీనికొరకే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడిన విషయాన్ని గుర్తుకు తెచ్చారు.మంద కృష్ణమాదిగ ఎస్సీ రిజర్వేషన్లలో ఉప వర్గీకరణతోనే ఆయా ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని ఉద్యమించిన విషయాన్ని ఈ సందర్భంగా ఏసుబాబు మాదిగ గుర్తుచేశారు.స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ అలుపెరగని పోరాటం చేస్తుందని రాష్ట్రప్రభుత్వం త్వరితగతిన ఉప వర్గీకరణ నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదం జరిపి చట్టపరంగా అమలు చేయాలని ఏసుబాబు మాదిగ ప్రభుత్వాన్ని కోరారు.



# రెడ్డి పేరంటాలమ్మ దేవస్థానంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

నాదెండ్ల, మార్చి17, ప్రభాతవార్త: మండలంలోని సాతులూరు గ్రామంలో వేంచేసి ఉన్న రెడ్డి పేరంటాలమ్మతల్లి, నాగలింగేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం జరిగిన నూతన శిఖర కలశ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు మర్రిరాజశేఖర్‌పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో వజ్జా వీరాంజనేయులు, గొర్రె చంద్రరాజు, వజ్జా నాగేశ్వరరావు, యర్రంనేని వాసు, ఈదర సురేష తదితరులు పాల్గొన్నారు.



# అన్న క్యాంటీన్లను అధికారులు నిత్యం పర్యవేక్షించాలి

## విజయవాడ కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,మార్చి 16,ప్రభాతవార్త: అన్న క్యాంటీన్‌ను నిత్యం పర్యవేక్షించి ఎటువంటి మరమ్మత్తులున్నా వెంటనే చేయించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన 18వ డివిజన్ రాణీగారితోటలో ఉన్న అన్న క్యాంటీన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పరిధిలోని అన్న క్యాంటీన్లలో ఎటువంటి మరమ్మత్తులు



# గుంటూరు నగర సమగ్రాభివృద్ధికి దోహదపడేలా స్టాండింగ్ కమిటీ నిర్ణయాలు

గుంటూరు కార్పొరేషన్,మార్చి 17,ప్రభాతవార్త : గుంటూరు నగరంలో వార్డ్ ల వారీగా సమగ్రాభివృద్ధికి దోహదపడేలా, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా షుమారు 361 పనులకు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటి ఆమోదం తెలిపిందని స్టాండింగ్ కమిటి సమావేశానికి అధ్యక్షత వహించిన కొమ్మినేని కోటేశ్వరరావు తెలిపారు. సోమవారం స్టాండింగ్ కమిటి సమావేశం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగర మేయర్ హాజరు కానందున ఏపి మున్సిపల్ కార్పోరేషన్ యాక్ట్ 1955 ప్రకారం స్టాండింగ్ కమిటి సభ్యుల్లో ఒకరిని సమావేశానికి తాత్కాలిక అధ్యక్షులుగా ఎన్నుకోవచ్చున్న నిబందన మేరకు స్టాండింగ్ కమిటి సభ్యులు కొమ్మినేని కోటేశ్వరరావు ని అధ్యక్షులుగా మిగిలిన సభ్యులు ఏకాభిప్రాయంతో ఎన్నుకొని, నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి స్టాండింగ్ కమిటి సమావేశం నిర్వహించి పలు అభివృద్ధి పనులకు, అనంతరం జరిగిన ప్రత్యేక సమావేశంలో రూ.670.23 కోట్ల ప్రారంభ నిల్వ, రూ.864.04 కోట్ల జమలు అంచనాలతో రూ.1534.27 కోట్ల 202526 వార్షిక బడ్జెట్ కు ఆమోదం తెలిపారు. సమావేశంలో స్టాండింగ్ కమిటి సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, దాసరి లక్ష్మీదుర్గ, ముప్పవరపు భారతి, నూకవరపు బాలాజీ, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమీషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎగ్జామినర్ నాగేంద్ర కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, సెక్రెటరి పి.శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.



# మిర్చి గోడౌన్ నిర్వహకులపై చట్టపరమైన చర్యలు : కమిషనరు

గుంటూరు కార్పొరేషన్,మార్చి 17,ప్రభాతవార్త : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో మిర్చి తొడెమెలు తీసే గోడౌన్ ల వ్యర్థాల వలన ప్రజలు మిర్చికోరుతో ఇబ్బందులు పడుతున్నారని పలు ఫిర్యాదులు అందుతున్నాయని, నిర్వహకులు తగు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ స్పష్టం చేశారు. సోమవారం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి , ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి చుట్టగుంట సెంటర్ నుండి మిర్చి యార్డ్ వరకు పర్యటించి, మిర్చి తొడెమెల గూడౌన్ ల్లో పరిశీలించి యాజమాన్యాలతో మాట్లాడి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు, యాజమాన్యాలకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చుట్టగుంట పరిసర ప్రాంతాల పలు కాలనీల్లో మిర్చి తొడెమెల వలన తీవ్ర కోరుతో ఇబ్బందులు పడుతున్నట్లు, అనారోగ్య సమస్యలు వస్తున్నట్లు ప్రజలు అనేక ఫిర్యాదులు అందిస్తున్నారని, తొడెమెలు తీసే గూడౌన్ నిర్వహకులు తక్షణం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. తొడెమెలను రోడ్ల మీద, డ్రైన్లలో వేయరాదని, అలా వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొందరు తొడెమెలను దహనం చేస్తున్నారని, అటువంటి వారిని గుర్తించి, భారీ అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. కొత్తకాలనీ మెయిన్ రోడ్ పై ఏర్పడిన పైప్ లైన్ లీకును మరమత్తు చేయాలని, ఎమినిటి కార్యదర్శులు ఎప్పటికప్పుడు సచివాలయం పరిధిలో లీకులను గుర్తించడం, మర మత్తులు చేయించాలని ఆదేశం చారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ మిర్చి తొడెమెలు తీసే గూడౌన్లలో ఎక్కువ మంది మహిళా కార్మికులు పని చేస్తున్నారని, యాజమాన్యాలు వారికి త్రాగునీరు, టాయ్ లెట్స్ వంటి మౌలిక వసతులను కల్పించాల న్నారు. తొడెమెలను గుట్టలుగా మెయిన్ రోడ్ల పక్కన వేయడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటిని గూడౌన్ లోపలే స్టోర్ చేసుకోవాలన్నారు. పర్యటనలో సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈలు శ్రీనివాస్, మధుసూదన్, కార్పొరేటర్ అడకా పద్మావతి, ఏఈలు, టిపిఎస్ లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



# కరుణకు ప్రతీక రంజాన్

**-13వ డివిజన్ లో ఇఫ్తార్ విందుల్లో పాల్గొన్న గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్**

గుంటూరు తూర్పు=,మార్చి 17,ప్రభాతవార్త : కరుణకు ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఎదుట వారికి సాయం చేయాలని, వారి కష్టాల్లో పాలుపంచుకోవాలని ఖురాన్ గ్రంథం చెబుతుందని వివరించారు. దేవుని చూపిన మార్గంలో నడుస్తూ, అల్లాహ్ బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు మానవత్వం దయ, కరుణతో దేవుని అనుగ్రహం పొందవచ్చని చెప్పారు.



## ఏసుప్రభువు ప్రేమశాంతి కరుణ బాట ప్రతి ఒక్కరికి స్ఫూర్తి : గడ్డి కృష్ణారెడ్డి

ఎ కొండూరు, మార్చి 17, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో క్రైస్తవుల చర్చి నిర్మాణం కొరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి దంపతులు రూ.20వేలు విరాళం అందచేశారు. చీమలపాడు గ్రామంలో చర్చి ఆవరణలో 3 రోజులూ జరుగుతున్న క్రైస్తవ మత కూటాలకు కృష్ణారెడ్డి రోజారాణి దంపతులు చీఫ్‌గెస్ట్‌లూ పాల్గొని మాట్లాడుతూ ఏసు ప్రభువుబ బోధించిన నిర్మలమైన ప్రేమ దయ శాంతి కరుణ ప్రతి ఒక్కరిపట్ల సాకారాన్ని పొరుగువారిపట్ల చూపాలని అందరూ బాగుండాలని అప్పుడే ఏసు ప్రభువుకు నిజమైన నివాళి అని ప్రభువు చూపిన బాటలో పయనించాలని వీరు కోరారు. ఈ చర్చి పాస్టర్ కొచ్చర్ల విజయరావు చంద్రమ్మ దంపతులు చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపి కృష్ణారెడ్డి రోజారాణి దంపతులను ఆశీర్వదించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాస్టర్లు సంఘ పెద్దలు చర్చియూత్ తదితరులు పాల్గొని దాత కృష్ణారెడ్డి రోజారాణి దంపతులను శాలువలతో సత్కరించారు. కృష్ణారెడ్డి రోజారాణి దంపతులు క్రైస్తవ సోదరులు సంఘపెద్దలు చర్చియూత్ కృతజ్ఞతలు తెలిపారు.



## కులమతాలకతీతంగా రక్తదానంతో ప్రాణాలు కాపాడుతున్న హెల్పింగ్ హ్యాండ్స్

తిరువూరు, మార్చి 17, ప్రభాతవార్త : తిరువూరు బోసుబొమ్మ సెంటర్ సంజీవిని హాస్పిటల్లో పట్టణ పరిధిలోని బ్రెయిన్‌లో బ్లడ్‌క్లాట్ అయ్యి చికిత్స పొందుతున్న 15వ వార్డుకు చెందిన పరిమి మరియమ్మకు అత్యవసరంగా ఏబి పాజిటివ్ బ్లడ్ గ్రూప్ అవసరం రాగా రెండవ ప్యాకెట్‌లో భాగంగా కౌన్సిలర్ మోదుగు ప్రసాద్‌ని సంప్రదించారు. వెంటనే స్పందించిన ప్రసాద్ గ్రూప్ సభ్యులు షాహిన్‌భాయ్‌కి తెలుపగా వెంటనే వచ్చి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు కౌన్సిలర్లు మోదుగు ప్రసాద్, మూడు దుర్గారావు, ఇనపనూరి రవి, తిరువూరు కామెడీ స్టార్ పజిల్ భాయ్, మర్సకట్ల దిలీప్, మద్దిబోయిన నరేష్, దోమందుల కిషోర్, సిరికొండ నాగేశ్వరరావు అభి (పరిపూర్ణ చారిటబుల్ ట్రస్ట్), ల్యాబ్ టెక్నీషియన్ చక్రి పరిమి తేజ, వేణు పాల్గొన్నారు. అత్యవసర సమయంలో ఫోన్ చేసిన వెంటనే స్పందించి క్షణాల్లో వచ్చి బ్లడ్ డొనేట్ చేసిన షాహిన్ భాయ్‌కి మరియమ్మ కుటుంబ సభ్యులు మరియు కౌన్సిలర్ ప్రసాద్, డాక్టర్ అశోక్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఇస్త్రీబండి వితరణ

ఎ కొండూరు, మార్చి 17, ప్రభాతవార్త : విజయవాడకు చెందిన ప్రవాసాంధ్రుడు బొప్పన మహీనాథ్ చౌదరి (లండన్) తనయుడు బొప్పన హనీష్ మహత్ పుట్టినరోజు సందర్భంగా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుల ఆశీస్సులతో ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామానికి చెందిన గవ్వలపల్లి జమలయ్య అనే రజకుడికి ఇస్త్రీబండి వితరణ గావించారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు మేదూరి లక్ష్మీ నారాయణాచార్యులు సుంకర స్టైల్ కుమార్ రజకుడు జమలయ్య వ్యాపారాభివృద్ధి దినదినాభివృద్ధి చెందాలని దీవించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు మహీనాథ్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవ్వలపల్లి జమలయ్య ఎన్నారై ప్రవాసాంధుడు మహీనాథ్ తెలుగుదేశం పార్టీ శ్రేణులకు నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



## వాసవి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

తిరువూరు, మార్చి 17, ప్రభాతవార్త : వాసవి క్లబ్ ఆధ్వర్యంలో తిరువూరులో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రం సోమవారం జూలూరు వెంకట రమణయ్య ప్రారంభించారు. వీరితో నాళ్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పూజాకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

నాదెండ్ల,మార్చి17, ప్రభాతవార్త: మండలంలోని సాతులూరు గ్రామంలో రెడ్డి పేరంటాలమ్మతల్లి, నాగలింగేశ్వరస్వామి దేవస్థానాల్లో జరిగిన కలశ ప్రతిష్ట ముగింపు కార్యక్రమాల్లో మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డిపేరంటాలమ్మతల్లి చాలా మహిమ గల తల్లి అని, కోరిన కోరికలు తీర్చే మహాశక్తి స్వరూపిణిగా ఆ తల్లిని పూజించటం మన అదృష్టమని ప్రత్తిపాటిచెప్పారు. అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్న ప్రసాద వితరణ ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్‌మోహన్, వజ్జే వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# గార్డ్స్ ఆధ్వర్యంలో కుసుమధర్మన్న జయంతి

చిలకలూరిపేట, మార్చి17, ప్రభాతవార్త: జ్ఞానేవ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో సోమవారం తొలి దళిత కవి,స్వాతంత్ర్య సమరయోధుడు కుసుమధర్మన్న 126వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పి.వి.సుబ్బారావు మాట్లాడుతూ కుసుమధర్మన్న అనేక దళిత ఉద్ధరణ రచనలు చేశారని, మాకొద్దు ఈ నల్లదొరతనము అని స్వదేశీయులపైనే తిరుగుబాటు చేసిన ధైర్యశాలి అని కొనియాడారు. కార్యక్రమంలో ముందుగా కుసుమధర్మన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బాలల సాహితీవేత్త డాక్టర్ దార్ల బుజ్జిబాబు, న్యాయవాది దాసరి చిట్టిబాబు, గేరా యాకోబు, పొనుగుబాటిబుల్లిబాబు, నలమాల దానయ్య, గుంజి వీరాంజనేయులు, ఇనగంటి నాగరాజు, బత్తుల విక్రమ్, షేక్ భాషా తదితరులు పాల్గొన్నారు.



# వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

చిలకలూరిపేట, మార్చి17, ప్రభాతవార్త: వాణిజ్య పన్నుల శాఖ సత్తెనపల్లి కార్యాలయం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని వాసవీ ధ్యాన మందిరంలో వృత్తిపన్ను స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృత్తిపన్ను వసూలు, రిజిస్ట్రేషన్ నిర్వహించటం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వృత్తిపన్ను చెల్లింపు, జియస్‌టి, రిజిస్ట్రేషన్‌లపై అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వాణిజ్య పన్నుల విభాగం అధికారులు యమ్. కనికిరెడ్డి, టి.నిత్యానందం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా ఎంపికైన కొత్తమాసు శ్రీనివాసరావు,సామా శ్రీనివాసరావు, ఐతా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం

చిలకలూరిపేటటౌన్, మార్చి17, ప్రభాతవార్త: పట్టణంలోని బ్రిలియంట్ పాఠశాలలో సోమవారం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాట్లాడిన వక్తలు పొట్టిశ్రీరాములు మహోన్నత జీవిత విషయాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఐతా వెంకటప్రసాదు, కొత్తమాసు పూర్ణచంద్రారావు,కొలిశెట్టి శివసుబ్రమణ్యం, పొట్టి సుబ్బారావు, శికాకొల్లి రామారావు, మద్దిరాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# కంచికచర్ల శ్రీ సీతారామాంజనేయస్వామి వారి దేవస్థానం పునఃప్రతిష్ట వార్షికోత్సవ వేడుకలు

కంచికచర్ల మార్చి 17 ప్రభాతవార్త : కంచికచర్ల శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానం పునఃప్రతిష్ట వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవపేతంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం స్వామివారి ఆలయంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ఆరాధన పంచగవ్య క్షీర జలములతో స్నన, అధివాసము ప్రధాన హోమములు, నవగ్రహ పూజలు, నవగ్రహ హోమం హారతులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పూర్ణాహుతితో వార్షికోత్సవం వేడుకలు కార్యక్రమాలు ముగుస్తాయి. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించేందుకు రామాలయ అభివృద్ధి కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. ఆలయ పూజారి భాష్యం వెంకట రామ శేష భట్టర్ (తారంబాబు) ఆధ్వర్యంలో వార్షికత్సోవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద ఎత్తున ఈ పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు.



# రాజధాని అమరావతి లో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహం ఏర్పాటుపై ఆర్యవైశ్యుల హర్షం

కంచికచర్ల మార్చి 17 ప్రభాతవార్త: ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజులపాటు కఠోర దీక్ష చేపట్టి ఆత్మ బలిదానం చేసిన పొట్టి శ్రీరాములు 58 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయటానికి ముఖ్యమంత్రి నిర్ణయించటం పట్ల కంచికచర్ల ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాసవి యువసేన అధ్యక్షులు జులూరి విశ్వనాథం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరలా వచ్చే జయంతి నాటికి పొట్టి శ్రీరాములు విగ్రహం నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని, అమరావతి లోనే మెమోరియల్ కూడా ఏర్పాటు చేస్తానన్నారని, అదేవిధంగా పొట్టి శ్రీరాములు స్వగ్రామమైన పడమటిపల్లి లోని నివాసాన్ని మ్యూజియంగా రూపుదిద్దుతామని, గ్రామంలో ఆధునిక వసతులతో ఆరోగ్య కేంద్రం, హైస్కూల్ భవన నిర్మిస్తామని, గ్రామస్తుల కోరిక మేరకు బకింగ్ హామ్ కెనాల్ బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చినందులకు చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంత్రి నారా లోకేశ్ టీజీ భరత్ శ్రీరామ్ రాజగోపాల్ లకు కూటమి ప్రభుత్వానికి కంచికచర్ల వాసకి యువసేన తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాతి కోసం పొట్టి శ్రీరాములు బతికారిన తెలుగువారి చరిత్ర ఉన్నంతవరకు ఆయన గుర్తుంటారని పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది అని ఆర్యవైశ్య సోదరులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు దొడ్డా రామ్మోహన్ రావు,కపలవాయి సుబ్బారావు, మారేమళ్ళ సతీష్, వేములపల్లి వెంకటరత్నం దివ్వెల కాశీ, కొప్పు నాగరాజు దొడ్డా జయ నరసింహారావు కొప్పు ప్రసాదు పమిడిమర్రి పవన్, చందులూరు శ్రీకాంత్ దొడ్డా మహేష్ తదితర ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

